


www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

శనివారం | 04 | జూలై | 2026 | పేజీలు: 08


# సర్కార్ బడుల్లో నాణ్యమైన విద్య

**త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకశీ**

**దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, త్వరలోనే ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని కూడా ప్రభుత్వం అమలు చేయనున్నదని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కొత్తకోట మండలం రాయినిపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన కిచెన్ షెడ్ ప్రారంభోత్సవ కార్యక్రమం, అలాగే అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ..మిగతా 2లో



## మహిళా సాధికారతకు కేంద్రం పెద్దపీట

**బండి సంజయ్**

**మహిళల స్వావలంభనే సర్కార్ ధ్యేయం**

**డాక్టర్ కవ్వంపల్లి**

**మానకొండూర్, అక్షిత న్యూస్ :** మహిళా సంక్షేమం, ఆర్థికాభివృద్ధి సాధికారతకు మోదీ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చెప్పారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని మహిళా ప్రాంగణంలో కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి కేంద్రం పాటుపడుతోందని, ఉజ్వల పథకంలో భాగంగా 11 కోట్ల గ్యాస్ కనెక్షన్లు మహిళలకు ఇచ్చామని చెప్పారు. త్వరలో మహిళలకు 35 శాతం రిజర్వేషన్లు తీసుకు వస్తామన్నారు. స్వయం ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా మహిళలకు విడుతల వారీగా ఆటోలు ఇప్పించే ప్రయత్నం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి చెప్పారు. గూడ్స్ ఆటోలు మన కరీంనగర్‌లో ..మిగతా 2లో



## నిధులివ్వకుంటే ఉద్యమం

**జూపల్లి రాజీనామా చేయాలి**

**మాజీ మంత్రి హరీశ్ రావు**

**సంగారెడ్డిలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలి**

**సంగమేశ్వర-బసవేశ్వర ప్రాజెక్టులకు నిధులు ఇవ్వకపోతే ఉద్యమాలు చేపడతామని హెచ్చరిక**





**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం అప్పుల విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని, మంత్రి జూపల్లి కృష్ణారావు తన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు డిమాండ్ చేశారు. సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ ..మిగతా 2లో

## మహిళల ఆర్థిక ప్రగతి లక్ష్యం

**ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లతో ఎస్‌హెచ్జీ మహిళల ఉపాధికి మార్గం**

**తంగళ్ళపల్లిలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఆగర్వాల్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల, అక్షిత బ్యూరో :** ఇందిరా మహిళా శక్తి యూనిట్లు మహిళా సంఘాల ఆర్థిక ప్రగతికి దోహదపడుతున్నాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ..మిగతా 2లో

## పకడ్బందీగా భూ రీసర్వే

**జాప్యం లేకుండా పారదర్శకంగా పూర్తి**

**రాష్ట్ర రెవెన్యూ కార్యదర్శి, భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీఎస్ లోకేష్ కుమార్**





**మెదక్, అక్షిత బ్యూరో :** మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం వీడియో సమావేశ మందిరంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్, భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా కలెక్టర్ ..మిగతా 2లో

## మహిళా సాధికారతకు కేంద్రం పెద్దపీట

మొదటి పేజీ తరువాయి...

మాత్రమే నడుస్తున్నాయని, వీటికి మరింత డిమాండ్ పెరిగే అవకాశాలున్నాయన్నారుఅన్నిరంగాల్లో మహిళలను ప్రోత్సహించే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ఏ ప్రభుత్వమైనా ప్రజలకు మంచి చేయాలని చూస్తుందని, అయితే గత పాలకులు మాత్రం ఇందుకు భిన్నంగా పని చేశారని, గత పాలకులకు మహిళలను ప్రోత్సహించాలన్న సోయి లేకుండా పోయింద న్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 20 వేల మంది విద్యార్థులకు సైకిళ్లు కొని ఇవ్వడమే కాకుండా పదో తరగతి చదివిన విద్యార్థులకు పరీక్ష ఫీజులు కట్టిన విషయాన్ని బండి సంజయ్ కుమార్ గుర్తు చేశారు.

## మహిళల స్వావలంభనే సర్కార్ ధ్యేయం

మొదటి పేజీ తరువాయి...

ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎవరిపై ఆధారపడకుండా స్వయం సమృద్ధి సాధించేలా మహిళలను తీర్చిదిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. మహిళలను కోటీశ్వరులను చేయాలనే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని చెప్పారు. మహిళా సంఘాలకు రూ.10లక్షల రుణంతో పాటు ఇన్సూరెన్స్ కల్పిస్తున్నామని డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. మహిళల్లో కష్టపడే తత్వం మెండుగా ఉండటం వల్ల ప్రభుత్వ పథకాలతో వారు సత్ఫలితాలను సాధిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు,కార్యక్రమాలన్నీ మహిళా ప్రాంగణం ద్వారా ప్రవేశపెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.మహిళలను బలోపేతం చేసేలా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అందిస్తున్న సహాయం, చేస్తున్న కృషి ఎంతో గొప్పదని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.

## నిధులివ్వకుంటే ఉద్యమం

మొదటి పేజీ తరువాయి...

కార్యకర్తల ఆత్మీయ సమావేశం, సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పుల విషయంలో ముఖ్యమంత్రి అసెంబ్లీలో చెప్పిన లెక్కలు, మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించిన లెక్కలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయని అన్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి చెప్పిన వివరాలు నిజమా, లేక మంత్రి చెప్పినవే నిజమా అనే విషయాన్ని ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. అప్పుల లెక్కలపై తాను అసెంబ్లీలో ఆధారాలతో మాట్లాడినట్లు పేర్కొంటూ, ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. సంగమేశ్వర--బసవేశ్వర ప్రాజెక్టులకు ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని హరీశ్ రావు కోరారు. ఈ ప్రాజెక్టుల ద్వారా జిల్లాలో లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. నిధులు విడుదల చేయకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉద్యమాలు, పాదయాత్రలు నిర్వహిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించేవారని, ప్రస్తుతం రైతులకు చెల్లించాల్సిన నిధులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. సింగూరు ప్రాజెక్టు మరమ్మతుల విషయంలో కూడా ప్రభుత్వం ఇప్పటి వరకు చర్యలు చేపట్టలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల అసైన్డ్ భూములకు రక్షణ కల్పిస్తామని ఎన్నికల హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం అదే భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లాలో వందల ఎకరాల అసైన్డ్ భూములు ప్రమాదంలో ఉన్నాయని, గిరిజనులను నష్టపరిచే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, వృద్ధులకు రూ.4,000 పెన్షన్, ఫీజు రీయింబర్స్‌మెంట్, పీఆర్సీ అమలు వంటి ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, ఎమ్మెల్యేలు మాణిక్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, శశిధర్ రెడ్డి, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పకడ్బందీగా భూ రీసర్వే

మొదటి పేజీ తరువాయి...

ప్రతిమా సింగ్, అదనపు కలెక్టర్ నగేష్, ఏడి ల్యాండ్ సర్వే కిషన్ సంబంధిత ఆర్డీవోలు, తాహసిల్దార్లు, లైసెన్స్ సర్వేయర్లతో జిల్లాలో భూ సర్వే అమలు తీరు, భూభారతి, సాదా బైనామా , రెవిన్యూ సదస్సులు నిర్వహణ సంబంధిత అంశాలపై భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీవిస్ లోకేష్ కుమార్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ డీవిస్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 24 గ్రామాలు రీ సర్వే ఎంపికకగా 7 గ్రామాల్లో పూర్తి రీ సర్వే పూర్తి అయిందని,18 గ్రామ సభలు నిర్వహించారని తెలిపారు. మిగతా జిల్లాలతో పోలిస్తే మెదక్ జిల్లా సమర్థవంతంగా భూ సర్వే నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు.

భూముల రీ సర్వే ప్రక్రియలో తహసిల్దార్లు ఆర్డీవోలు చిత్తశుద్ధితో వ్యవహరించాలని క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న అంశాలను భూ పరిపాలన నిబ నిబంధనలకు లోబడి సర్వే ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ భూ సర్వేలో ప్రభుత్వ భూముల పరిరక్షణలో పటిష్ట చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించేటప్పుడు దారిద్య రేఖకు దిగువన ఉన్న నిజమైన భూ లబ్దిదారులకు న్యాయం చేసే దిశగా ఈ రీ సర్వే జరగాలని స్పష్టం చేశారు. భూముల రీసర్వే ప్రక్రియకు సంబంధించి ఎక్విప్మెంట్స్ సరిపడా అందుబాటులో ఉంచుతామన్నారు.

లైసెన్స్ సర్వేయర్లకు ల్యాండ్ పార్సిల్ మ్యాప్స్



భూముల సరిహద్దులు స్పష్టంగా ఉండేందుకు వీలుగా కొత్తగా ల్యాండ్ పార్శిల్ మ్యాప్ నంబర్లను కేటాయిస్తున్నట్లు తెలిపారు.

వివాదాల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ గతంలో రికార్డుల్లో ఉన్న వ్యత్యాసాలను సరిచేస్తూ, సరిహద్దు వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో పటిష్ట ప్రణాళికతో ఈ సర్వే ప్రక్రియ పూర్తి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వ సేవలు, మ్యుటేషన్ ప్రక్రియలు పారదర్శకంగా, జాప్యం లేకుండా అందించాలని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 134 గ్రామాలు సర్వే ప్రక్రియ పూర్తి అయినవని తెలిపారు.

భూ సర్వే నిర్వహించేటప్పుడు గ్రామ సభలు ఏర్పాటు చేసేటప్పుడు డెడ్ లైన్ తప్పని సరిగా పాటించాలన్నారు. గ్రామ సభల తేదీలు వాయిదా వేయకూడదని స్పష్టం చేశారు

భూ సర్వేలో బౌండరీ ఫిక్సింగ్, ప్రభుత్వ భూములు గ్రామకంఠం సంబంధిత విషయాలలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. గతంలో 1946 సంవత్సరంలో సర్వే నిర్వహించడం జరిగిందని అప్పటినుండి ఎలాంటి సర్వే జరగలేదని భూముల రీ సర్వే ప్రక్రియ చేపట్టి నిజమైన భూలబ్దిదారులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. లైసెన్స్ సర్వేయర్స్ కు గౌరవ వేతనం అందించే విషయంలో సుముఖత వ్యక్తం చేస్తూ వారం వారం చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని ల్యాండ్ సర్వేయర్ ఏ, డి కిషన్ ను ఆదేశించారు.అనంతరం సాదాబైనామా, భూభారతి పెండింగ్ దరఖాస్తులపై మండలాల వారీగా రివ్యూ నిర్వహించారు. పెండింగ్ దరఖాస్తులు కట్ ఆఫ్ డేట్ పెట్టుకుని పరిష్కరించాలన్నారు.

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ కమీషనర్ మరియు భూభారతి ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ ..ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహణ అత్యంత పారదర్శకంగా జరగాలని గతంలో నిర్వహించే సర్వే సాధారణ ఎక్విప్మెంట్తో జరిగిందని ఇది పూర్తిగా డిజిటల్ సర్వేనని సమర్థతతో పూర్తిచేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, రీ-సర్వే కార్యక్రమం నిర్దేశిత గడువులోగా, అత్యంత ఖచ్చితత్వంతో పూర్తి కావడానికి జిల్లా యంత్రాంగం పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తుందని, కమిషనర్ ఆదేశాల మేరకు పనుల వేగాన్ని మరింత పెంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక ప్రగతి లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కింద రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జీ) మహిళలు వెంకటసాయి కోల్డ్ ప్రెస్ ఆయిల్ & ఫ్లోర్ మిల్ యూనిట్, కోవిదా మిల్క్ పాయింట్ ఏర్పాటు చేసుకోగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం ప్రారంభించారు. వాటి పని తీరు, ఉపాధి, ఆదాయం తదితర వివరాలను మహిళలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి కింద రెండు యూనిట్లు ప్రారంభించామని తెలిపారు. ఒక యూనిట్లో కోల్డ్ ప్రెస్సింగ్ ఆయిల్, పిండి గిర్ని, ఇతర దాదాపు ఆరు యంత్రాలు ఏర్పాటు చేశారని తెలిపా రు. దాదాపు రూ. 11 లక్షల 50 వేలతో యూనిట్ ప్రారంభించారని వివరించారు. దీనికి పీఎం ఎఫ్ ఎం ఈ కింద రూ.3 లక్షల 50 వేల సబ్సిడీ అందుతుందని వెల్లడించారు. అలాగే మరో మహిళ డైరీ యూనిట్ ను ఏర్పాటు చేసుకున్నారని, దీనికి మహిళా సంఘాల నుంచి దాదాపు రూ.5 లక్షల రుణం ఇప్పించామని తెలిపారు. ఇక్కడ ఇతర డైరీ ఉత్పత్తులు అందుబాటు లో ఉంటాయని పేర్కొన్నారు. జిల్లాలో ఇలాంటి మరిన్ని యూనిట్లు ఏర్పాటు చేసేందుకు మహిళలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. యూనిట్లు ఏర్పాటు చేయడంతో ఉపాధితో పాటు మహిళా సాధి కారతకు దోహదం చేస్తుందని వివరించారు. బ్యాంకర్ల సమావేశంలో ఇదే విషయంపై చర్చించి.. మహిళా సంఘాలకు రుణాలు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశా మని తెలిపారు. జిల్లాలోని గ్రామీణ మహిళా, పురుష అభ్యర్థులకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆర్ సేటీ ఆధ్వర్యంలో అందుబాటులో ఉందని వెల్లడించారు. శిక్షణను యువత సద్వినియో గం చేసుకోవాలని, ఆర్థికంగా రాణించేందుకు వినియో గించుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మల్లికార్జున రావు, ఏఎంసీ వైస్ చైర్మెన్ నర్సింగం, ఇంచార్జి తహసీల్దార్ మురళి, ఇంచార్జి ఎంపీడీఓ రమేష్, ఎంపీఓ మీర్జా, సర్పంచ్ లక్ష్మీరాజం, తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ బడుల్లో నాణ్యమైన విద్య

మొదటి పేజీ తరువాయి...

ఆదర్శ్ సురభి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కిచెన్ షెడ్ ప్రారంభించి, నూతన తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, తద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలకు ప్రస్తుతం అధిక డిమాండ్ ఉందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని కూడా అమలు చేయనున్నట్లు చెప్పారు. విద్యార్థులకు పోషకాహారం అందించి వారి ఆరోగ్యంతో పాటు విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాయిని పేట పాఠశాలకు జిల్లా కలెక్టర్ తన నిధుల నుంచి రూ.23.80 లక్షలు మంజూరు చేసి పాఠశాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని, ఇందుకు ప్రత్యేకంగా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పాఠశాల స్థాయి నుంచే కృత్రిమ మేధస్సు ఏఐ విద్యను కూడా ప్రవేశపెట్టే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాయిని పేట ప్రభుత్వ పాఠశాలలో సమర్థవంతమైన ఉపాధ్యాయ బృందం పనిచేస్తోందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన



విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ యాదయ్య, ఎమ్ఈఓ కృష్ణయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, రాయినిపేట సర్పంచ్ భాగ్యలక్ష్మి, డి ఎస్ ఓ శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బిమపల్లి యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల కరుణాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏదుల రిజర్వాయర్ ముంపు బాధితులకు రూ.2.34 కోట్ల చెక్కుల పంపిణీ

## 47 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి అక్షిత ప్రతినిధి : వనపర్తి నియోజకవర్గంలోని ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో ముంపుకు గురైన కొంకలపల్లి గ్రామానికి చెందిన 47 మంది లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2 కోట్ల 34 లక్షలను మంజూరు చేసిందని వనపర్తి ఎమ్మెల్యే మేఘరెడ్డి అన్నారు. శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంబంధిత లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఏదుల రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి తమ పొలాలు, ఇండ్లు కోల్పోయి పునరావాస కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చిందని, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ గత పాలకులు తమ సమస్యలను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తమ కష్టాలను గుర్తించి ప్రతి కుటుంబానికి నష్టపరిహారం అందజేయడం ఆనందదాయకమని, తమకు న్యాయం జరుగుతోందనే నమ్మకం కలిగిందని లబ్ధిదారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ ముంపు బాధితుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. పొలాలు, ఇండ్లు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ముంపు బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, గోపాల్పేట ఉమ్మడి మండల మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు సత్య శీలా రెడ్డి, రేవల్లి మండల అధ్యశులు సుల్తాన్ గ్రామ సర్పంచ్ బాలనాగయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షులు పర్వతాలు, లోడి రఘు, ఆర్డిఓ ఎంఆర్ఓ, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించిన

# బోగారం గ్రామసర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్



రామన్నపేట అక్షిత ప్రతినిధి: రామన్నపేట మండలం, బోగారం గ్రామానికి చెందిన శ్రీ చలమల్ల శ్రీనివాసరెడ్డి మృతి తో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ సందర్భంగా బోగారం గ్రామ సర్పంచ్ శ్రీ కూనూరు సాయికుమార్ గౌడ్ మృతుడి భౌతిక మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబానికి ధైర్యం చెబుతూ, ఈ క్లిష్ట సమయంలో తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు.మానవత్వాన్ని చాటుకుంటూ మృతుడి కుటుంబానికి రూ. 10,000/– (పదివేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ మాట్లాడుతూ, "శ్రీ చలమల్ల శ్రీనివాసరెడ్డి గారి మరణం గ్రామానికి తీరని లోటు. వారి కుటుంబ సభ్యులు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని పొందాలని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పాల్గొని మృతుడికి ఘనంగా నివాళులర్పించారు.

## ఏ.జి.ఎంగా పదోన్నతి పొందిన కే.టి.కే ఓసీ-2 ప్రాజెక్టు ఆఫీసర్ దొంత శ్యామ్ సుందర్



అక్షిత ప్రతినిధి భూపాలపల్లి: భూపాలపల్లి ఏరియాలో సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం మరింత కష్టపడి పని చేస్తానని నూతన ఏ.జి.ఎం గా పదోన్నతి పొందిన దొంత శ్యామ్ సుందర్ అన్నారు..తనకి ఈ అవకాశం కల్పించిన యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు..

కే.టి.కే ఓసీ–2 లో ప్రాజెక్టు ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న దొంత శ్యామ్ సుందర్ ఏ.జి.ఎం గా పదోన్నతి పొందారు..పదోన్నతి పొందిన అధికారిని భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి శుక్రవారం అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పదోన్నతి పొందడం అధికా రుల పనితీరుకి నిదర్శనమని, అధికారుల బాధ్యతను మరింత పెంచుతుందని తెలిపారు. సంస్థ పట్ల అంకిత భావం తో పనిచేస్తూ సంస్థ అభ్యున్నతికి తోడ్పడాలని కోరారు..

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన తిమ్మాపూర్ బీజేపీ నేతలు



మానకొండూర్ అక్షిత న్యూస్: తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీ మహాత్మానగర్ లోని మహిళా శిశు వికాస కేంద్రంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుక్రవారం పర్యటించారు. లోగోడ సి ఎస్ ఆర్ నిధులతో మహిళలకు ఎలక్ట్రిక్ ఆటోలను అందించిన సందర్భంగా మహిళా వికాస కేంద్రం యంత్రాంగం చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సీఎస్ఆర్ నిధులతో కొనుగోలు చేసిన ఉచిత కుట్టు మిషన్లను శుక్రవారం మహిళ లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమం సందర్భంగా తిమ్మాపూర్ మండల బీజేపీ నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. మంత్రిని కలిసిన వారిలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, బూట్ల శ్రీనివాస్, మవురుపు సంపత్, కొయ్యడ శ్రీనివాస్, ఎర్రోజు లక్ష్మణాచారి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఓదెలు, దురిశెట్టి రమేష్, సుగుణాకర్, భూమ్ రెడ్డి, బీజేవైఎం నాయకులు దురిశెట్టి అజయ్, ప్రేమ్ చంద్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికులను కాంట్రాక్ట్ వర్కర్స్‌గా గుర్తించాలి

### మిషన్ భగీరథ కార్మికులకు ప్రతినెల 1వ తేదీన వేతనాలు ఇవ్వాలి.. ఏజీ భుట్టో టి.యు.సి.ఐ జిల్లా ఉపాధ్యక్షులు



మక్తల్ అక్షిత ప్రతినిధి: నారాయణపేట జిల్లా,కృష్ణా మండలం గుడెబల్లూర్,పంప్ హౌస్ దగ్గర మిషన్ భగీరథ కార్మికులు నిరసన చేపట్టారు.నారాయణపేట జిల్లా కృష్ణా మండలం గుడెబల్లూర్ పంప్ హౌజ్ దగ్గర మిషన్ భగీరథ లో పనిచేస్తున్న కార్మికులు నిరసన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పెంచిన వేతనాలు ఒకటో తారీకు వరకు రాకపోవడం అట్లాగే మిషన్ భగీరథ కార్మికులకు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులుగా గుర్తించకపోవడం చాలా సిగ్గుచేటు కార్మికులు నిత్యం ప్రతిరోజు గ్రామాలలో నీటి సరఫరా చేస్తున్నారు.ముఖ్యమంత్రి జీవో 6 ప్రకారం పెంచిన జీతాలను మాకు వర్తింప జేసి ప్రతినెల 1వ తేదీన వేతనాలు ఇవ్వాలని నిరసన కార్యక్రమం చేపట్టారు.అదేవిధంగా మిషన్ భగీరథ అధికారులు కూడా కార్మికులను నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.కార్మికుల సమస్యలను పరిష్కరించకపోవడం పి.ఎఫ్.ఈ.ఎస్.ఐ కట్ట కపోవడం సకాలంలో వేతనాలు రాక చాలా ఇబ్బంది గురవుతున్నామని,ముఖ్యమంత్రి ప్రకటన కార్మికులకు ఆశలు లేపిన కానీ మిషన్ భగీరథ కార్మికులకు నిరాశ గానే మిగిలిపోయింది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో మక్తల్ సత్యసాయి స్కీం 26 సంవత్సరాల కెళ్ళి కొనసాగుతున్నది ఈ స్కీం లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.కానీ తెలంగాణ ముఖ్యమంత్రి విడుదల చేసిన వేతనాలు సత్యసాయి కార్మికులకు వర్తింపజేయాలని రాష్ట్రంలో మిషన్ భగీరథ కార్మికులకు అందరికీ 6 నెంబర్ జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పని ప్రదేశంలో నిరసన తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ.జీ భుట్టో,టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ మిషన్ భగీరథ కార్మిక సంఘం కార్యదర్శి,ఉపాధ్యక్షులు తిప్రేస్పల్లి శ్రీనివాసులు,కార్యవర్గ సభ్యులు రవి,రవి ప్రసాద్,సాబేర్ మియా,నారాయణ,మహేష్,కుమార్ శివరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్‌లో పిల్లల హాస్పిటల్ ప్రారంభం



భీమదేవరపల్లి, అక్షిత ప్రతినిధి: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ బస్టాండ్ సమీపంలో రత్నగిరి గ్రామానికి చెందిన పిల్లల వైద్యులు డాక్టర్ దేశాయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పిల్లల హాస్పిటల్ ను సుధాకర్ మెమోరియల్ హాస్పిటల్ ప్రముఖ వైద్యులు టి సుధాకర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల కోసం పిల్లల హాస్పిటల్ ముల్కనూర్ లో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఆదరి రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్ యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మండల సురేందర్, కొప్పూరు పంచముఖ ఆంజనేయ స్వామి వ్యవస్థాపక అధ్యక్షులు కాసం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY


# ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఎల్ఏలకు అవగాహన

## డాక్టర్ గోదా విష్ణు రెడ్డి ...



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి :** ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ 'సర్ 'కార్యక్రమాన్ని సమర్థవంతంగా, తప్పుల్లేకుండా పూర్తి చేయాలనే లక్ష్యంతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుమార్తె డాక్టర్ గోదా విష్ణు రెడ్డి గురువారం బీఎల్ఏలకు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు.


ఈ సందర్భంగా 6, 49, 50, 52, 53, 54 డివిజన్ల పరిధిలోని బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశమై ఎన్యుమరేషన్ ఫారాలను సరైన విధంగా నింపడం, ఓటర్ల వివరాలను పొరపాట్లు లేకుండా నమోదు చేయడం, అవసరమైన సవరణలు చేయడం, 2002 ఓటరు జాబితాను ప్రస్తుత పోలింగ్ స్టేషన్ నంబర్లతో సరిపోల్చే విధానంపై సవివరంగా అవగాహన కల్పించారు.



అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేయాలని సూచిస్తూ, ప్రతి అర్హత కలిగిన ఓటరికి సరైన మార్గదర్శకత్వం అందించి ఎలాంటి లోపాలకు తావు లేకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని బీఎల్ఏలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత డివిజన్ ఇన్‌చార్జీలు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, బూత్ లెవల్ ఏజెంట్లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కడ్తల్ మండలం గానుగుమర్ల తండా సర్పంచ్ సేవ్యా నాయక్ కుమార్తె వివాహ వేడుకకు హాజరైనఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియ జేశారు, ఈ కార్యక్రమంలో. కుటుంబ సభ్యులు జాన్య నాయక్ తో పాటు మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, ఉప సర్పంచ్ లక్పతి నాయక్,మాజీ ఉప సర్పంచ్ పాండు నాయక్,స్థానిక నాయకులు హరిలాల్ గోపి, వెంకటేష్, రఘు,మల్లేష్ నాయక్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిమ్స్‌లో జర్నలిస్టులకు ప్రత్యేక హెల్త్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

## టీ జే ఏ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్



**యాదాద్రి భువనగిరి/అక్షిత బ్యూరో:** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఆసుపత్రిలో జర్నలిస్టుల కోసం ప్రత్యేక హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు మహమ్మద్ షానూర్ డిమాండ్ చేశారు.ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేస్తూ నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులు అనేక ఒత్తిడులు, ప్రతికూల పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నారని, ఎండనక, వాననక, పగలు--రాత్రి తేడా లేకుండా ప్రజా సేవలో నిమగ్నమయ్యే జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు అవసరమని,జర్నలిస్టులకు ఆరోగ్య సమస్యలు తలెత్తిన సమయంలో సరైన వైద్య సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.వైద్య సేవలు, క్రమానుగత ఆరోగ్య పరీక్షలు, వైద్య సదుపాయాలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, మండల అధ్యక్షులు సిద్దులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి రంగంలో రాణించాలి

## సర్పంచ్ తలసాని కృష్ణ రెడ్డి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** యువత స్వయం ఉపాధి రంగంలో రాణించాలని సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మార్చాల గ్రామంలో పాత కాటన్ మిల్ దగ్గర కంకల రామకృష్ణ,శ్రీ మల్లికార్జున ఫుడ్ కోర్ట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి లో రాణించాలని ఫుడ్ కోర్ట్ ఓనర్ కంకల రామకృష్ణ ను ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో కాటన్ మిల్ జనరల్ మేనేజర్ ఎస్.కె సీనా,రవీందర్ బాబు,మాజీ సర్పంచ్ దేశం వెంకటరెడ్డి,మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్,మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, మాజీ వార్డు సభ్యులు పురం రాంరెడ్డి, లింగం, నరేష్ గౌడ్, శ్రీశైలం, వార్డు సభ్యులు కిషోర్, పర్వత రెడ్డి, మల్లేష్, బాలరాజ్, యాదయ్య, జంగయ్య గౌడ్, జంగమయ్య, గ్రామ యువకులు పెద్దలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదల సొంతింటి కల సాకారం

## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి, అక్షిత న్యూస్:** వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులు రాధా-రాజా గౌడ్, మాధవి-బాలచందర్ నాయుడు, గజ్జలయ్య, లక్ష్మిలకు నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంట్లో కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు భావోద్వేగానికి లోనై తమ అనుభవాలను పంచుకున్నారు. గత పది సంవత్సరాల పాలనలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పి ఎన్నోసార్లు అధికారుల చుట్టూ, రాజకీయ నాయకుల చుట్టూ తిరిగినా ఎవరూ పట్టించుకోలేదని వాపోయారు. అద్దె ఇళ్లలో, పాడుబడిన గుడిసెల్లో ఎన్నో కష్టాలు పడుతూ జీవించామని, సొంతింటి కోసం ఎన్నో సంవత్సరాలు ఎదురుచూశామని తెలిపారు. అయితే నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరై తమ జీవితాల్లో వెలుగులు నింపాయని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించిన రూ.5 లక్షల సహాయంతో తమ కలల ఇంటిని నిర్మించుకొని నేడు గృహప్రవేశం చేసుకోవడం జీవితంలో మరచిపోలేని ఘట్టమని పేర్కొన్నారు. సొంతింటి కల నెరవేరుతుందని ఎప్పుడూ ఊహించలేదు. బాధలను అర్థం చేసుకొని ఇల్లు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటాం" అని లబ్ధిదారులు కృతజ్ఞతాభావంతో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోందన్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు అందేలా కృషి చేస్తామని, గ్రామీణ ప్రాంతాల్లో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.

# ఏపీలో మా బిడ్డలు డెలివరీ అయితే టీజీలో డబ్బులు ఇవ్వరా?

## రాష్ట్ర లేబర్ కమీషనర్‌కు భవన నిర్మాణ కార్మికుల వినతి



**సత్తుపల్లి , అక్షిత న్యూస్:** ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు,కల్లూరు మండలాలకు చెందిన భవన నిర్మాణ కార్మికులు సీఐటీయూ అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డు దగ్గరలో గల టంగుటూరి అంజయ్య కార్మిక సంక్షేమ భవనం(తెలంగాణ రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం) లో అదనపు కమిషనర్ ఈ.గంగాధర్, వెంకటరెడ్డి లను కలసి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వివరించారు.వివరాల్లోకి వెళితే గత నెల రోజుల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆసుపత్రులలో డెలివరీ అయిన తెలంగాణా భవన నిర్మాణ కార్మికుల కుమార్తెలకు,భార్యలకు తెలంగాణా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు ఇచ్చే ముప్పయి వేల రూపాయల ఆర్థికసాయంకు మీసేవ కేంద్రాలలో దరఖాస్తులు ఆన్లైన్ కావడం లేదని,ఏపీ లో డెలివరీ అయితే టీజీ లో డబ్బులు ఇవ్వరా అని ప్రశ్నిస్తు వినతిపత్రాలు ఇచ్చారు.వెంటనే సర్వర్ లో మార్పులు చేసి ఏ రాష్ట్రశీలో డెలివరీ లు అయినా ఆన్లైన్ చేసుకునేలా అవకాశం ఇచ్చి పాత పద్ధతిలోకి మార్చి న్యాయం చేయాలని పేర్కొన్నారు.అంతే కాకుండా సి ఎస్ సి హెల్త్ టెస్టుల లీజు రద్దు చేసి కార్మికులకు నేరుగా వైద్య పరీక్షల కోసం ఆర్థిక సాయం అందించాలని,కార్మికుల పిల్లలకు చదువుల కోసం స్కాలర్షిప్పులు ఇవ్వాలని,కార్మికుని స్వంత గృహ నిర్మాణానికి బోర్డ్ నుండి ఐదు లక్షల రూపాయలు వరకు ఇవ్వాలని,55 ఏళ్ళు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు ఆరువేల రూపాయల చొప్పున పెన్షన్ ఇవ్వాలని,కార్మిక సంఘాల నాయకులతో బోర్డు అడ్వైజరీ కమిటి ఏర్పాటు చేయాలని,సహజ మరణానికి ఇచ్చే రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని ఐదు లక్షలకు పెంచాలని,ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థలకు అవకాశం లేకుండా అన్ని పథకాలను నేరుగా ప్రభుత్వమే బోర్డు ద్వారా అందించాలని,ప్రసూతి,వివాహ సమయంలో ఇచ్చే ముప్పయి వేల సాయాన్ని లక్ష రూపాయలకు పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో: వేంసూరు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ బాజీ,మండల మహిళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు పర్సా సరోజిని, చిన్నమల్లేల గ్రామ నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వరరావు,కల్లూరు మండల బాధ్యులు ఇనపనూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నీటిపారుదల ప్రాజెక్టుల అభివృద్ధిపై ప్రత్యేక సమీక్ష

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న నీటిపారుదల ప్రాజెక్టుల పురోగతి, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ఆయకట్టు విస్తరణ తో పాటు పలు అంశాలపై శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నీటిపారుదల శాఖ జిల్లా కార్యాలయంలో శుక్రవారం అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు రిజర్వాయర్లు, కాలువలు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు, సాగునీటి కాలువల విస్తరణ పనుల స్థితిగతులపై సమీక్షించారు. రైతులకు సాగునీరు అందే విధంగా అన్ని పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో భాగంగా డి-5, డి-8 కాలువల విస్తరణ పనులపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే, ఈ పనులు పూర్తయితే అనేక గ్రామాల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్‌కు సంబంధించిన వివరణాత్మక ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే గోపాల్పేట రిజర్వాయర్‌కు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. బుద్ధారం స్టేజ్-2 ఆన్లైన్ రిజర్వాయర్‌కు సంబంధించిన అంశాలపై చర్చించిన ఎమ్మెల్యే, భవిష్యత్తు సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టాలని తెలిపారు. ఖిల్లా ఘణపురం మండలంలోని గణపసముద్రం రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పెద్దమందడి మండలం గట్ల ఖానాపూర్ గ్రామంలో నిర్మించనున్న రిజర్వాయర్‌కు సంబంధించిన నివేదికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఖాన్ చెరువు అభివృద్ధి, సంబంధిత పనుల పురోగతిపై కూడా సమీక్షించారు. రేవల్లి మండలం తలుపునూరు, తలుపునూరు తండాలలో దాదాపు 2000 ఎకరాల ఆయకట్టు సాగునీరు అందించేందుకు అవసరమైన చర్యలపై చర్చించారు. ఏదుల, అనంతపూర్ గ్రామాల ఆయకట్టు విస్తరణ అంశాన్ని ప్రాధాన్యతగా తీసుకొని అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. భీమా కెనాల్ విస్తరణ పనులపై అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే, రైతుల సాగునీటి అవసరాలను తీర్చేలా కాలువల సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మహబూపాల సముద్రం రిజర్వాయర్ సుందరీకరణ పనులపై కూడా చర్చిస్తూ, పర్యాటకాభివృద్ధికి తోడ్పడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కర్నే తండా లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి చేసి ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయోజనం చేకూర్చాలని ఆదేశించారు. బుద్ధారం రైట్ కెనాల్ ఆయకట్టును స్థిరీకరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సాగునీరు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పెండింగ్‌లో ఉన్న ప్రతి నీటిపారుదల పనిని దశలవారీగా పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఈ, డీసీ , ఎస్ఈ, ఈఈ, డిఈ లు ఏఈలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్మాస్ పూర్‌లో మల్లన్న దేవాలయంలో చోరీ

### సీసీ కెమెరాలలో రికార్డు అయిన చోరీ దృశ్యాలు



**రాజన్న సిరిసిల్ల, అక్షిత:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలోని మల్లన్న దేవాలయంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఆలయంలో చోరీ జరిగిన విషయం గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్ సేకరిస్తూ, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. చోరీకి సంబంధించిన దృశ్యాలు ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల్లో రికార్డు అయినట్లు పోలీసులు తెలిపారు.సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. అయితే చోరీకి గురైన నగదు లేదా ఇతర విలువైన వస్తువుల వివరాలు ఇంకా పూర్తిగా తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలపై

# ధ్వజమెత్తిన మాజీ ఎమ్మెల్యే



**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** రాష్ట్రంలో,జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, కేవలం అసత్య ప్రచారాలతో కాలయాపన చేస్తోందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు..రాష్ట్రానికి స్పష్టమైన విజన్, దీర్ఘకాలిక ప్రణాళిక, ప్రజల పట్ల బాధ్యత కలిగిన నాయకత్వం అవసరమని అన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆ దిశ కనిపించడం లేదని విమర్శించారు.భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాల 7 నెలలు గడుస్తున్నా ముఖ్యమంత్రి ప్రవర్తనలో మార్పు రాలేదని, ఎన్నికల వాగ్దానాలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. రూ. 4,000 వృద్ధాప్య పెన్షన్, రూ. 15,000 రైతుబంధు, మహిళలకు రూ. 2,500 ఆర్థిక సాయం వంటి హామీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఫీజ్ రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు, యాప్‌ల నిబంధనలతో యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..

**హాస్పిటల్‌లో అన్ని సమస్యలే అయినా పట్టించుకోరు**

స్థానిక సమస్యలపై స్పందిస్తూ, భూపాలపల్లి జిల్లా ఆసుపత్రి కనీస పారిశుధ్యం, నీరు, డాక్టర్ల పర్యవేక్షణ లేక ఏజెంట్ల అడ్డాగా మారిందని, గత రెండేళ్ల డెలివరీలు, ఓపీ గణాంకాలను కలెక్టర్ బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తాము ప్రతిపాదించిన బైపాస్ రోడ్డు పనులను నిర్లక్ష్యం చేయడం వల్లే ఆర్టీఓ లాంటి ఉన్నతాధికారి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. తాడిచర్ల మైనింగ్ నుండి జెన్కో వరకు కన్వేయర్ బెల్ట్ పనులను పూర్తి చేయకుండా రోడ్డు రవాణా దోపిడీకి తెరలేపారని, జెన్కో మెయింటెనెన్స్‌ను ప్రైవేట్ పరంచేసి ఆర్థిక ప్రయోజనాలు పొందడానికే ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి తన భాష మార్చుకుని, ప్రజలను మభ్యపెట్టడం మానేసి హామీలను నెరవేర్చకపోతే ప్రజలు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు..

ఈ సమావేశంలో బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మందల రవీందర్ రెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ రాజు, మాజీ కౌన్సిలర్లు జక్కం రవి, నూనె రాజు, ముంజపల్లి మురళి, టిఆర్ఎస్ యూత్ నాయకులు సింగనవేని చిరంజీవి, భాగ్యలక్ష్మి స్థానిక నాయకులు పాల్గొన్నారు..

## వరంగల్ మెత్రాసన నూతన పీఠ కాపరికి శుభాకాంక్షలు...

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు , డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**కాజీపేట్, అక్షిత ప్రతినిధి:** వరంగల్ మెత్రాసన నియమిత పీఠ కాపరి దుర్గంపుడి విజయపాల్ పీఠాధిపత్య అభిషేక మహోత్సవానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , వర్ధన్నపేట శాసన సభ్యులు కేఆర్ నాగరాజు , డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన పీఠ కాపరి దుర్గంపుడి విజయపాల్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన పీఠాధిపత్యంలో వరంగల్ మెత్రాసనం ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి, సమాజానికి శాంతి, సామరస్యం, మానవతా విలువలను చాటిచెప్పేలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, క్రైస్తవ మత విశ్వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

## సిరిసిల్లలో భారీ ప్రమాదం తప్పింది



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారీ ప్రమాదం తృటిలో తప్పింది. సిరిసిల్ల పట్టణం లో పెద్దూర్ బస్టాండ్ సమీపంలో ఉన్న 33 కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్ వైర్లు అకస్మాత్తుగా తెగి జనవాసాలపై పడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. భారీ శబ్దాలతో విద్యుత్ తీగలు ఇళ్లపై పడటంతో ప్రజలు ఒక్కసారిగా ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ ఘటనలో పలు ఇళ్లలో టీవీలు, విద్యుత్ వైరింగ్‌తో పాటు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు షార్ట్ సర్క్యూట్‌కు గురై దెబ్బతిన్నట్లు బాధితులు చెబుతున్నారు. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరట కలిగించింది. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను నిలిపివేసి మరమ్మతు పనులు చేపట్టారు. తెగిపోయిన విద్యుత్ లైన్‌ను వెంటనే తొలగించి కొత్త లైన్ ఏర్పాటు చేయాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

## లక్ష్మాపురంలో శ్రీ గంగదేవమ్మ తల్లి పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన శ్రీ గంగదేవమ్మ తల్లి పండుగ మహోత్సవాలకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, గ్రామంలో శాంతి, సౌభాగ్యాలు నెలకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని శ్రీ గంగదేవమ్మ తల్లిని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కలెక్టర్ దంపతులకు కూతురు

### శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగం



**గద్వాల అక్షిత న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రెండోసారి తండ్రి అయ్యారు. కలెక్టర్ దంపతులకు మొదటిసారి కుమారుడు జన్మించగా, గురువారం కూతురు పుట్టారు. ఈ శుభవార్తను పురస్కరించుకొని పలువురు ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం శుక్రవారం కలెక్టర్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తమ కుమార్తెను ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కలెక్టర్ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

## రామంతాపూర్‌కు ప్రత్యేక పోలీస్ స్టేషన్ కోరిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, జూలై 3:** ఉప్పల్ నియోజకవర్గం లోని రామంతాపూర్ డివిజన్‌కు ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామంతాపూర్ డివిజన్‌లో సుమారు లక్ష మంది జనాభా నివసిస్తున్నారని, ప్రస్తుతం ఈ ప్రాంతం ఉప్పల్ పోలీస్ స్టేషన్, ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఉండటంతో సమర్థవంతమైన పోలీసింగ్‌లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. అలాగే హబ్సిగూడ ప్రాంతాన్ని రామంతాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి తీసుకురావాలని కూడా కోరారు. పెరుగుతున్న జనాభా, విస్తారమైన భౌగోళిక పరిధి, మాదకద్రవ్యాల కార్యకలాపాలు, సంఘవ్యతిరేక శక్తుల కదలికలను సమర్థవంతంగా నియంత్రించేందుకు ప్రత్యేక పోలీస్ స్టేషన్ అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొత్త పోలీస్ స్టేషన్ ఏర్పాటు వల్ల నేర నియంత్రణ, నిఘా వ్యవస్థ మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజలకు వేగవంతమైన పోలీసు సేవలు అందుతాయని తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని రామంతాపూర్ డివిజన్‌కు ప్రత్యేక పోలీస్ స్టేషన్ మంజూరు చేసే ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి, వీలైనంత త్వరగా ఆమోదించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డీజీపీని కోరారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ దేవస్థాన చైర్మన్ రామచంద్రయ్య శర్మ



**పెద్దవంగర, అక్షిత బ్యూరో చీఫ్:** పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన చిలుక వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను మాజీ పాలకుర్తి దేవస్థాన చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కష్టకాలంలో పార్టీ కార్యకర్తలకు భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షురాలు నిమ్మల విజయ శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి, మాజీ వార్డు సభ్యురాలు చిలుక రజిత, ధర్మారపు సుమలత, యాకయ్య, బీఆర్ఎస్ నాయకులు వీరభద్రి, 9వ వార్డు ఇన్‌చార్జి చిలుక మహేష్, మాజీ ఎంపీటీసీ జలగం బక్కమ్మ, సోమయ్య, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, కుల పెద్దలు, మహిళలు, బంధువులు పాల్గొని మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు చేరాలి

### ఎంపీ గోడం నగేశ్

### ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలును మరింత సమర్థవంతంగా చేపట్టి, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ఫలాలు చేరేలా అధికారులు కృషి చేయాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు.

శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఎంపీ గోడం నగేశ్ అధ్యక్షతన నిర్వహించగా, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, మున్సిపల్ చైర్‌పర్సన్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో గత ఏడాది కాలంగా వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు, పెండింగ్ పనులు, భౌతిక, ఆర్థిక పురోగతిపై శాఖల వారీగా సమగ్ర సమీక్ష నిర్వహించారు.

గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులు, ఈజీఎస్, మెటీరియల్ వర్క్స్, 'ఏరువాక--మన ఊరు మన చేను' కార్యక్రమం, బ్యాంకు లింకేజీ, పంచాయతీరాజ్ శాఖ ద్వారా ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు, వ్యవసాయ శాఖ ద్వారా పీఎంకేఎస్‌వై అమలు, యూరియా నిల్వలు, విద్యుత్ శాఖ మౌలిక సదుపాయాలు, వైద్య ఆరోగ్య శాఖ నేషనల్ హెల్త్ మిషన్, విద్యాశాఖ సర్వ శిక్ష అభియాన్, పీఎం శ్రీ, మధ్యాహ్న భోజన పథకం, మహిళా శిశు సంక్షేమ శాఖ ఐసీడీఎస్, ఉద్యానవన, అటవీ, గిరిజన సంక్షేమ, క్రీడలు, పౌర సరఫరాలు, బీఎస్ఎన్ఎల్, నేషనల్ హైవే, లీడ్ బ్యాంక్ తదితర శాఖల పనితీరును సమీక్షించారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి శాఖ పనితీరును విడివిడిగా సమీక్షించి సమస్యలకు తక్షణ పరిష్కారాలు చూపాలని, అభివృద్ధి పనులు జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ కింద అర్హులైన ప్రతి జాబ్‌కార్డు దారుకు ఉపాధి కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు, అటవీ ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని, రేషన్ బియ్యం పారదర్శకంగా పంపిణీ చేయాలని తెలిపారు.

నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధి హామీ పనుల్లో సమాన పనిదినాలు, సమాన వేతనం అమలు చేయాలని, అనుమతులు లభించిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. యూరియా సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని, రైతులకు యూరియా యాప్ వినియోగంపై క్షేత్రస్థాయిలో సహాయం అందించాలని పేర్కొన్నారు.

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అటవీ అనుమతుల సమస్యలు ఉన్నచోట పరిష్కారం చూపాలని, నిర్మాణాల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.



ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ, భైంసా సమీప జాతీయ రహదారిపై ప్రమాదకర బ్లాక్‌స్పాట్లను గుర్తించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని, బాసర వంతెనను ప్రమాదరహితంగా తీర్చిదిద్దాలని కోరారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో రెవెన్యూ మ్యాప్‌లు లేని 14 గ్రామాల్లో సర్వేలు, 70 గ్రామాల్లో రీ-సర్వే చేపడుతున్నట్లు వెల్లడించారు.శాఖల వారీగా అధికారులు తమ పురోగతిని వివరించారు. జిల్లాలో 1.74 లక్షల జాబ్‌కార్డుదారులకు ఉపాధి కల్పిస్తున్నట్లు, ఇందిరమ్మ ఇండ్ల కింద 2,136 గృహాలు పూర్తిచేసి రూ.146 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకానికి రూ.17.74 కోట్లు వ్యయం చేసినట్లు, 20 పీఎం శ్రీ పాఠశాలలకు రూ.1.34 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. జిల్లాలో 2.49 లక్షల రేషన్ కార్డుల ద్వారా ప్రతి నెల ఉచిత సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు, 41,950 కొత్త రేషన్ కార్డులు జారీ చేసినట్లు వివరించారు. పీఎం కిసాన్ పథకం కింద 53 వేల మంది రైతులకు రూ.32 కోట్ల ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఖానాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక, భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాద్రి, అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డీఎఫ్‌వో సుశాంత్ సుఖదేవ్ బోబడే, డీఆర్‌వో రాథోడ్ రమేష్, డీఆర్‌డీవో విజయలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన

# జోన్-7 జోగులాంబ డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్

**జడ్చర్ల ,అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శనివారం మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ గ్రామ పర్యటన నేపథ్యంలో భద్రతా మరియు ఇతర ఏర్పాట్లను జోన్-7 జోగులాంబ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్, శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి తో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్ ప్రాంగణం, పార్కింగ్ స్థలాలు, ప్రజల రాకపోకల మార్గాలు, ట్రాఫిక్ నియంత్రణ మరియు ఇతర బందోబస్తు ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించారు.

అనంతరం డీఐజీ ఎల్.ఎస్.చౌహాన్, మాట్లాడు తూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి





పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరఫున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.

సీఎం గారి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధే మా లక్ష్యం..

## ప్రతి డివిజన్‌కు రూ.10 కోట్లకు పైగా నిధులు కేటాయించాము

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**కాజీపేట, అక్షిత ప్రతినిధి:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా ప్రజల అవసరాల ఆధారంగా అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఏబీసీ కేటగిరీ విధానంలో అత్యవసర పనులకు ప్రాధాన్యత ఇస్తూ నిధులు కేటాయించి అభివృద్ధిని వేగవంతం చేశామని చెప్పారు.

గత మూడు సంవత్సరాల్లో నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌కు సుమారు రూ.10 కోట్లకు పైగా అభివృద్ధి నిధులు



కేటాయించినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.

కాజీపేట పోలీస్ స్టేషన్ నుంచి సోమిడి వరకు ప్రధాన రహదారి అభివృద్ధి, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థల ఏర్పాటు, ఎస్సీ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి పనులు విస్తృతంగా చేపట్టామని తెలిపారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రహ్మత్‌నగర్ మసీదు పరిసర ప్రాంత అభివృద్ధి, మసీదు వద్ద రహదారి నిర్మాణం వంటి పనులను పూర్తి చేయడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, అధికారులు,ముస్లిం మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు స్కూళ్లకు దీటుగా సర్కారు బడులు

**దేవరకద్ర ,అక్షిత న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండలం రాయిని పేట గ్రామంలో జిల్లా కలెక్టర్ గారితో కలిసి 24 లక్షల రూపాయల నిధులతో పాఠశాల తరగతి అదనపు గదుల నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం కిచెన్ షెడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాణ్యమైన విద్య అందించడం తమ బాధ్యతగా ప్రభుత్వం భావిస్తోందని, అందులో భాగంగా ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దుతోందని తెలిపారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్య ఒకటే మార్గమన్నారు.





ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన సౌకర్యాలతో పాటు అర్హత, అనుభవం కలిగిన టీచర్లున్నారని, విద్యార్థులు చదువుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఏర్పాట్లు చేసిందని అన్నారు, విద్యనే తలరాతలను మారుస్తుందని, విద్యార్థులు మంచిగా చదువుకుని తమ కుటుంబానికి, తమ గ్రామానికి మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు.

## విద్యా వ్యాపారం చేస్తున్న డాన్ బాస్కో పాఠశాలపై,

# నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాధికారులపై చర్య తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** విద్యా వ్యాపారాన్ని పెంచి పోషిస్తు ప్రయివేటు విద్యా సంస్థలతో కుమ్మక్కయిన విద్యాధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, విద్యను వ్యాపారంగా మార్చి నిబంధనలు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలను సామాగ్రిని విక్రయిస్తున్న డాన్ బాస్కో పాఠశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా డాన్ బాస్కో పాఠశాలలో ఇష్టారాజ్యంగా విద్యార్థులకు పుస్తకాలు సామాగ్రి విక్రయిస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా





పట్టుకొని అనంతరం మండల విద్యాధికారులకు సమాచారం ఇవ్వగా రాజకీయ పలుకుబడితో వచ్చి చూసి చూడనట్లు వ్యవహరించి వెళ్లిపోగా జిల్లా విద్యాధికారి బిక్షపతి కి సమాచారం ఇవ్వగా నేను వస్తున్నాను అక్కడే ఉండండి అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరించాలని విద్యార్థులు తల్లిదండ్రులను విద్యా వ్యాపారం పేరుతో దోచుకు తింటుంటే ఎవరు మాట్లాడతారని ప్రశ్నించారు. విద్యా వ్యవస్థను కాపాడాల్సిన విద్యాధికారులే ప్రైవేట్ విద్యా సంస్థలతో లాలూచీపడి కుమ్మక్కై అవినీతికి పాల్పడుతున్నారని వెంటనే ఇట్టి విషయంపై సమగ్ర విచారణ జరిపి పాఠశాల యాజమాన్యం పై మండల జిల్లా విద్యాధికారులపై చర్య తీసుకోవాలని మండలంలో జరిగే ఫీజుల దోపిడీ, విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు డాన్ బాస్కో పాఠశాల పై చర్య తీసుకోకుంటే పోరాట ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, మండల నాయకులు తుర్కపల్లి లోకేష్, యాదాసు కార్తీక్ ముక్కిడి ప్రవీణ్ నవదీప్ తదితరులు పాల్గొన్నారు

# టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ మెకానిక్స్ డే వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐదో వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** ప్రపంచ మెకానిక్స్ డే సందర్భంగా శుక్రవారం పట్టణ కేంద్రంలోని అయ్యప్ప కొండ ఆవరణలో ఆమనగల్లు టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సంఘసేవకులు,5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము,శ్రీరామ ఆటో మొబైల్ సత్యం ముఖ్య అతిథిగా హాజరై టూ వీలర్ మెకానిక్ సృష్టికర్త గాట్లీబ్ డైమ్లర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి అసోసియేషన్ సభ్యులకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాపిశెట్టి రాము మాట్లాడుతూ మెకానిక్ వృత్తి సమాజానికి ఎంతో కీలకమైన సేవ అని అన్నారు. ప్రజల నిత్యజీవితంలో వాహనాల నిర్వహణలో మెకానిక్‌ల పాత్ర అమూల్యమని కొనియాడారు. నైపుణ్యంతో, కష్టపడి పనిచేసే మెకానిక్‌లు ఆర్థికాభివృద్ధికి కూడా తమ వంతు సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. యువత నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యక్షులు పర్వతాలు ఉపాధ్యక్షులు రాఘవేందర్ కోశాధికారి శ్రీను,గౌరవ అధ్యక్షులు కృష్ణ, నరసింహ,కొండల్,లక్ష్మణ్,నర్సింహ,మల్లేష్, జంగయ్య, శ్రీను, వెంకటేష్, రవి, మల్లేష్, మహేష్, రాజు, విజేందర్,శ్రీను,రాజు,విక్రమ్ సింగ్, క్రాంతి,శివ, సురేష్, రామన్న మిత్ర మండలి సభ్యులు శ్రీను నాయక్ లక్ష్మీపతి రవి ప్రేమ్ మహేష్ తదితరులు ఉన్నారు

# గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణులు, బాలింతల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి అక్కడి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సంబంధించిన వివిధ రికార్డులను తనిఖీ చేసిన కలెక్టర్, ప్రతి గర్భిణికి తప్పనిసరిగా రక్తహీనత (అనీమియా) పరీక్షలు నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించారు. రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయిలు తక్కువగా ఉన్న గర్భిణులకు అవసరమైన మందులు, పోషకాహార సలహాలు అందించి వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ప్రసవ గదిని (లేబర్ రూమ్) పరిశీలించిన కలెక్టర్, అక్కడ అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాల గురించి ఆరా తీశారు. ప్రసవాలకు వచ్చే గర్భిణులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని, పరిశుభ్రతను పాటిస్తూ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. గర్భిణులు, బాలింతల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ పరిమళ, ఇతర వైద్య అధికారులు, తదితరులు ఉన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# లారీ యజమానుల సంక్షేమానికి కృషి చేస్తా

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**




**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** భూపాలపల్లి లో ఉన్న ది కాకతీయ లారీ ఓనర్స్ , వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధి కి అన్నిరకాలుగా సహాయసహకారాలు అందిస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ అన్నారు.. సింగరేణి, సివిల్ సప్లై, బొగ్గు రవాణా టెండర్లలో ప్రాధాన్యం దక్కేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో లారీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది.. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు పులి వేణుగోపాల్, ప్రధాన



కార్యదర్శి బొంతల రాజు, ఉపాధ్యక్షుడు కొటాం సురేందర్, సహాయ కార్యదర్శి మేకల శ్రావణ్, కోశాధికారి చిత్తారి రాకేష్‌లను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అసోసియేషన్ సభ్యులు ఐక్యంగా ఉండి దరఖాస్తులు సమర్పిస్తే సింగరేణి, కొత్తగూడెం తదితర సంస్థల అధికారులతో మాట్లాడి టెండర్లు వచ్చేలా కృషి చేస్తానన్నారు. సివిల్ సప్లై, బొగ్గు రవాణా పనులు దళారుల చేతుల్లోకి వెళ్లకుండా స్థానిక లారీ యజమానులకే దక్కేలా ప్రభుత్వ స్థాయిలో ప్రయత్నిస్తానని చెప్పారు.

భూపాలపల్లిలో ఆటోనగర్ ఏర్పాటుకు కృషి చేస్తానని, లారీ అసోసియేషన్‌కు అవసరమైన స్థలం, ఫెన్సింగ్, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సింగరేణి అధికారులతో చర్చిస్తానన్నారు. కలెక్టర్, ఎస్పీ, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్‌తో సమావేశం నిర్వహించి ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, పట్టణ అభివృద్ధికి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.

ప్రభుత్వ సహకారంతో భూపాలపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, ప్రజల ఆశీర్వాదంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, డిసిసి అధ్యక్షులు బట్టు కరుణాకర్, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, లారీ యజమానులు తదితరులు పాల్గొన్నారు..

## జులై10న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

**విద్యాశాఖ మంత్రిని నియమించాలి..**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసప్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు**




**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:** ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని వెంటనే మార్చుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసప్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజకుమార్ డిమాండ్ చేశారు.

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రావినారాయణరెడ్డి భవన్ లో ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు...ఈ సందర్భంగా వారు మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు..

ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అధ్యాపకుల ఖాళీలు భారీగా పేరుకుపోయినా భర్తీ చేయడం లేదన్నారు.సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం,ప్రైవేటీకరణకు ప్రోత్సాహం ఇస్తూ పేద విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో విద్యారంగ అభివృద్ధిపై అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందన్నారు. విద్యార్థుల సమస్యలపై స్పందించకుండా కాలయాపన చేయడం దురదృష్టకరమన్నారు .

ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,సంక్షేమ హాస్టళ్లలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.ప్రభుత్వ విద్యను బలోపేతం చేసి ప్రైవేటీకరణ విధానాలను నిలిపివేయాలన్నారు. జులై 10వ తేదీన తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ను పాఠశాల,కళాశాల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉల్లేరావు బన్నీ, స్మరణ్, రాజుల శివ, దొగ్గల చరణ్ తదితరులు పాల్గొన్నారు

## బస్సు సర్వీసును ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే



**దేవరకద్ర, అక్షిత న్యూస్:** మూసాపేట్ మండలం పోల్కంపల్లి గ్రామంలో పోల్కంపల్లి టు మహబూబ్ నగర్ బస్సు సర్వీస్ ను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభిం చి, అనంతరం గ్రామస్తులతో కలిసి బస్సులో ప్రయాణించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి తదనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ గత 20, 25 క్రిందట పోల్కంపల్లి గ్రామానికి బస్సు సర్వీస్ నడిచేదని, కాలక్రమేనా బస్సు సర్వీసు రద్దవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారని, తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, గత ఎమ్మెల్యే చుట్టూ గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు కాళ్ళు అరిగేలా తిరిగిన పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు, కానీ తాము ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ గ్రామానికి బస్సు సర్వీసును ఏర్పాటు చేసి, గ్రామస్తుల చిరకాల కోరిక నెరవేర్చమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి గ్రామస్తులు తప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు.

## సత్తుపల్లిలో వేలాది మందితో భారీ వనమహోత్సవ ర్యాలీ..

**పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, ఖమ్మం జిల్లా కలెక్టర్,సబ్ కలెక్టర్ తదితర ఉన్నతాధికారులు**




**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలో రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా సుమారు 15,000 మందితో భారీ వనమహోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం సత్తుపల్లి పట్టణంలో పర్యావరణ పరిరక్షణపై విశేష చైతన్యం తీసుకువచ్చింది.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.జలగం వెంగళరావు డిగ్రీ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. విద్యార్థులు, యువకులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో జేవీఆర్ గ్రౌండ్ కిక్కిరిసిపోయింది. అనంతరం జేవీఆర్ కాలేజ్ నుండి పాత సెంటర్ మీదుగా భారీ ర్యాలీ కొనసాగింది.ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు వేల సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణపై తమ మద్దతును తెలియజేశారు. ర్యాలీలో జానపద కళాకారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులతో కలిసి ఎమ్మెల్యే, డాక్టర్ దయానంద్ ర్యాలీలో పాల్గొనివారితోమమేకమయ్యారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ మాట్లాడుతూ, “ఇంత భారీ స్థాయిలో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం నిజంగా అభినందనీయం. నేను ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలతో జరిగిన కార్యక్రమంలో పాల్గొనడం ఇదే మొదటిసారి” అని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడమూ అంతే బాధ్యత అని అన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ, సత్తుపల్లి నియోజకవర్గం విద్య, అభివృద్ధి, సామాజిక చైతన్యంలో ముందంజలో ఉందని, ఈ భారీ వనమహోత్సవ ర్యాలీ రాష్ట్ర చరిత్రలో ప్రత్యేక గుర్తింపును పొందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్,డిఎఫ్ ఓ, ఖమ్మం జిల్లా డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ,ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రికి నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## లక్ష్మి పూర్ గ్రామంలో పేదోడికి పండుగ రోజు

**దర్వాజాతో సొంతింటి కల నెరవేరింది**

**కాంగ్రెస్ పాలనలో పేదవాడి జీవితంలో వెలుగులు**

**ఇందిరమ్మ ఇండ్లతో కొత్త ఆశలు**





**పెద్దపెల్లి అక్షిత ప్రతినిధి:** మంథని మండలం లక్ష్మీపూర్ గ్రామంలో శుక్రవారం రోజున పేద కుటుంబానికి సొంత ఇంటి కల సాకారమైంది. గ్రామానికి చెందిన బందెల కవిత రామ్ చందర్ కుటుంబ సభ్యులు తమ సొంత ఇంటి నిర్మాణానికి ఘనంగా భూమి పూజ చేసి దర్వాజ పెట్టినారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు ప్రత్యేక చొరవతో ఈ కుటుంబానికి న్యాయం జరిగింది. అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇంటి కలను నిజం చేయాలనే సంకల్పంతో వారు నిరంతరం కృషి చేస్తున్నారు. శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని నియోజకవర్గంలో సంక్షేమ ఫలాలు, అభివృద్ధి కార్యక్రమాలు పేదల గడప దాకా చేరాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో లక్ష్మీపూర్ గ్రామంలో పేద కుటుంబానికి ఇంటి నిర్మాణానికి అనుమతులు లభించడం గ్రామస్తుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. “ కాంగ్రెస్ ప్రభుత్వ దయతో మా కల నిజమైంది. ఈ సహాయానికి మేము జీవితాంతం రుణపడి ఉంటాం” అని లబ్ధిదారులు భావోద్వేగంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ చెరుకు తోట సురేష్ పొనగంటి రమేష్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.